# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440

సర్క్యులర్ నెం.18/2023

తేది.10-03-2023
మహబూబ్‌నగర్

**డియర్ కామ్రేడ్స్,**

యాదగిరి గుట్టలో మన రాష్ట్ర వార్షిక సమావేశములు తేది. 20-10-2021 నుండి 21-10-2021 వరకు జరిగినవి. ఆ తరువాత రెండు సర్కిల్ కార్యవర్గ సమావేశములు (11-09-2021 న ఖమ్మం, తేది. 18-06-2022న హైదరాబాద్‌లో) జరిగినవి మరియు ఒక జిల్లా కార్యదర్శుల సమావేశము తేది. 06-11-2022 న మన సర్కిల్ యూనియన్ ఆవరణలో జరిగినవి. వీటికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

ఈ మధ్య కాలంలో కొన్ని సమస్యలు పరిష్కరించబడనవి. కాని కొన్ని కార్పోరేటు ఆఫీసు, సర్కిల్ ఆఫీసు వివరణలు ఇచ్చినా కూడా హెచ్.టి.డి.లో పరిష్కరించబడుట లేదు. వాటిని సర్కిల్ కౌన్సిల్‌లో కూడా చర్చించాలని నిర్ణయించాను. సోప్/టవల్ మొదలగు అమెనిటీస్ పై కూడా కొన్ని జిల్లాలలో అధికారులు రాద్ధాంతము చేయుచున్నారు. ఇప్పుడు ఈ సమస్య ఆల్ ఇండియాలో చర్చించాలని డైరెక్టర్ (హెచ్.ఆర్) గారి దృష్టికి తెచ్చాము. ఒక వైపు 2018 తరువాత ట్రాన్స్‌ఫర్ల గూర్చి ఏ నిర్ణయాలు జరుగలేదు. అంతలో కోవిడ్ రావటము, వి.ఆర్.ఎస్. రావటము వలన సమస్య పరిష్కరించబడుట లేదు. ముఖ్యంగా సర్కిల్ అధికారులు కూడా మొక్కుబడిగా పని చేయుట వలన ఆలస్యం జరిగింది వాస్తవము. జిల్లాలలో న్యాయమైన ట్రాన్స్‌ఫర్‌లు పరిష్కరించబడుట లేదు. దానికి ముఖ్య కారణము బి.ఎ. పద్ధతి రానటము. అదే విధంగా రూల్ 8/ రూల్ 9లో కూడా చాలా జాప్యం జరిగింది. దాని వల్ల అసంతృప్తి వచ్చింది. ఇప్పుడిప్పుడే సర్కిల్ సి.జి.ఎం., జి.ఎం. (హెచ్.ఆర్) మరియు బి.ఎ. హెడ్లను నియమించారు. కావున పరిష్కారము కాగలదని ఆశిస్తున్నాను.

ఎన్నో ప్రయత్నాలు చేయగా జె.ఇ.పరీక్ష జరిగింది. కాని అనుకున్న లెక్కల ప్రకారము ఖాళీలు లేవు. దాని వల్ల ఎక్కువ మంది అభ్యర్థులు ఉత్తీర్ణులైన ఖాళీల దామాషాగా మెరిట్ లిస్ట్‌లో రాలేదు. దేశంలో (15) సర్కిల్స్‌లో మాత్రమే పరీక్ష జరిగింది. తిరిగి 2021- 2022కి ఖాళీలను గుర్తించి పరీక్ష జరుపగలమని కార్పోరేటు ఆఫీసు తెలియచేసింది. అదే విధంగా టి.టి.పరీక్ష కూడా 2020-2021 లకు గాను (13)సర్కిల్స్‌లో పరీక్ష ఆన్‌లైన్‌లో జరిపిస్తామని తెలియజేశారు. ఇదివరకు కౌన్సిల్ నిర్ణయానికి విరుద్ధము ఒక వరకు పరీక్షకురూ. 500/-లు ఫీస్ వసూలు చేశారు. కానీ పరీక్ష జరుగలేదు. కావున ఆ డబ్బు తిరిగి ఇవ్వాలని మేనేజ్‌మెంట్‌కు కేంద్ర యూనియన్ తెలియచేసింది.

ఈ మధ్యలో బి.ఎస్.ఎన్.ఎల్.లో చాలా వింతలు వింటున్నాము. ముఖ్యంగా బి.ఎస్.ఎన్.ఎల్.కు రెవెన్యూ రావాలంటే 4జి /5జి ని రూరల్‌లో అప్‌గ్రేడేషన్ చేస్తామని ప్రభుత్వ ప్రయత్నాలు మొదలైనవి. కానీ పట్టణాలలో 4జి /5జి అందుబాటులో లేకుంటే రెవెన్యూ ఎలా వస్తుంది. ప్రైవేట్ వారు దానిని తన అధీనంలోనికి తీసుకుంటారు. దీనిని లోతుగా ఆలోచిస్తే కేంద్ర ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ఒకే ఆలోచనతో బి.ఎస్.ఎన్.ఎల్.ను కుంటుపరుస్తున్నారని అనిపిస్తుంది. ల్యాండ్ మానిటైజేషన్ పేరుతో బి.ఎస్.ఎన్.ఎల్. యొక్క ఆస్తులను అమ్మే ప్రయత్నాలు చాలా జరుగుచున్నవి. అదే విధంగా అవసరము లేని ప్రదేశాలు ఖాళీచేసి ఎక్స్ఛేంజిలలో ఆఫీసులు పెడ్తున్నారు. అప్పుడు అసలు విషయం బయటకు వచ్చింది షిఫ్టింగ్‌ల పేరు మీద / స్క్రాప్ పేరు మీద అక్కరకు రానివి తీసివేయాలి కాని అందుబాటులో నున్న చాలా సామాన్లను స్క్రాప్ లో పెడుతున్నారని తెలిసింది. పూర్తి వివరాలు సేకరించి పై అధికారుల దృష్టికి తీసుకురావాలని బి.ఎస్.ఎన్.ఎల్.కు నష్టం కల్గించే పనులకుమనము సమర్థించకూడదని కోరుచున్నాను. అన్ని రకాలుగాబి.ఎస్.ఎన్.ఎల్‌కు నష్టము వాటిల్లుతుందని తెలుస్తుంది. తస్మాత్ జాగ్రత్త ! ఈ మధ్యలో అటెండెన్స్‌లపై అనవసరపు రాద్ధాంతాలు చేస్తు క్రింది స్థాయి ఉద్యోగులను బాధ పెడ్తు కొందరు అధికారులు తృప్తి పడ్తున్నారనిపిస్తుంది. అదే విధానాన్ని బి.ఎస్.ఎన్.ఎల్. అభివృద్ధికి ఎందుకు ఉపయోగించరో అర్థం కావడం లేదు.

ఈ మధ్యలో రెండు సమావేశాలు కార్పోరేటు ఆఫీసులో జరిగినవి (1) 28-02-2023 బి.ఎస్.ఎన్.ఎల్. సి.ఎం.డి. గారు బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న అన్ని యూనియన్‌లను, అసోసియేషన్‌లను పిలిచి బి.ఎస్.ఎన్.ఎల్, యం.టి.ఎన్.ఎల్. మర్జర్ గూర్చి, 4జి / 5జి సాంక్షన్స్ గూర్చి చెప్పుతూయూనియన్‌లు / అసోసియేషన్‌ల నుండి సలహాలు ఇవ్వాలని అడిగారు. దానిలో ముఖ్యంగా వారు ముందే ఎం.టి.ఎన్.ఎల్.లో నున్నయూనియన్‌లతో చర్చించారు. వారు చెప్పిన దాని ప్రకారము ప్రభుత్వము బి.ఎస్.ఎన్.ఎల్. కు ఒక లక్షా 4జి బి.టి.ఎస్.లను సమకూర్చడానికి 24,555.37 కోట్లు మంజూరు చేసిందని ఇవి 5జిని కూడా అనుసంధానము చేసే కెపాసిటీగా యున్నదని చెప్పారు. ఇక యం.టి.ఎన్.ఎల్.ను బి.ఎస్.ఎన్.ఎల్.లో విలీనం చేయడము గూర్చి చెప్పుతూ (ఎ) ఎం.టి.ఎన్.ఎల్.లో పనిచేసే వారు బి.ఎస్.ఎన్.ఎల్.లోనికి వస్తే బి.ఎస్.ఎన్.ఎల్. పేస్కేల్స్‌తో పని చేయాలి (బి) ఎం.టి.ఎన్.ఎల్.లోని ఆపరేషనల్ భాగమును మాత్రము తీసుకుంటామని వారి అస్తులు, బిల్డింగులు తమకు వద్దని చెప్పినట్టుగా చెప్పారు. (సి) ఎం.టి.ఎన్.ఎల్. లో వి.ఆర్.ఎస్. తెస్తామని చెప్పుతూ బి.ఎస్.ఎన్.ఎల్.లో వి.ఆర్.ఎస్.ను తేమని కూడా చెప్పారు. (డి) ఒక వేళ ఎం.టి.ఎన్.ఎల్. స్టాఫ్, బి.ఎస్.ఎన్.ఎల్.లో రామనుకుంటే ఏ కారణాల చేతనైనా యం.టి.ఎన్.ఎల్. మూసివేయబడినచో తాను బాధ్యుణ్ణి కానని ఎం.టి.ఎన్.ఎల్. యూనియన్‌లకు తెలియజేసానని చెప్పారు.

కానీ మనకున్న అనుమానాలలో ముఖ్యంగా ఎం.టి ఎన్.ఎల్. కంపెనీ షేర్ మార్కెట్‌లో లిస్ట్ చేయబడినది ముందు, దానిని డి-లింక్ చేయాలి. ఎం.టి.ఎన్.ఎల్. 30,000 కోట్లు అప్పు యున్నదని తెలుస్తుంది. మరి ఆఅప్పులన్ని ప్రభుత్వమే తీర్చాలి బి.ఎస్.ఎన్.ఎల్.లపై రుద్ద కూడదు. యం.టి.ఎన్.ఎల్.లో నున్న నెట్‌వర్క్ చాలా ఇబ్బందికరంగా యున్నది. నెట్ వర్క్ బాగు చేయాలంటే చాలాఖర్చు అవుతుంది అది కేంద్ర ప్రభుత్వమే భరించాలని కానీ ఇప్పుడిప్పుడేలాభాల బాటలోకి వెళ్తున్న బి.ఎస్.ఎన్.ఎల్.పై రుద్దరాదు. ఈ విధంగా బి.ఎస్.ఎన్.ఎల్.కునష్టపరిచే పరిస్థితులు కల్పిస్తే ఎం.టి.ఎన్.ఎల్.ను బి.ఎస్.ఎన్.ఎల్.లో మెర్జ్ చేయడం సరికాదని చెప్పుచున్నాము.

కానీ ఈ ప్రక్రియ అంతయు కంటి తుడుపుగా యుంటుందేమోనని అనుమానము. మన బి.ఎస్.ఎన్.ఎల్.లో ప్యాకేజీల పేరు మీద 80,000 పై చిలుకు ఉద్యోగులను వి.ఆర్.ఎస్.లో పంపిన ప్రక్రియను చూశము. ఇది అంతయు కేంద్ర ప్రభుత్వ కన్ను సన్నలతో జరుగుతుందని గుర్తించాలి. ఈ సమావేశములో అన్ని యూనియన్ / అసోసియేషన్‌ల నుండి 42కు పైగా ప్రతినిధులు హాజరైనారు.

2) రెండవ సమావేశము ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్. ప్రతినిధులతో తేది. 01-03-2023న డైరెక్టర్ (హెచ్.ఆర్.) సమక్షంలో జరిగింది. దానిలో ముఖ్య విషయాలు మీ ముందుంచుచున్నాను. (ఎ) 3వ వేజ్ రివిజన్ 0% పిట్‌మెంట్‌కు మించి ఇచ్చే పరిస్థితులలో మేనేజ్‌మెంట్ లేదని చెప్పుతూ ఇప్పటికే కాలాతీతము అయ్యింది. కావున తొందరగా వేజ్ రివిజన్ చేసుకోవటానికి ప్రయత్నించాలని తెలియచేశారు. పుణ్యకాలము గడుస్తే 2027 వస్తుందని గుర్తు చేసారు. అప్పుడు కంపెని పరిస్థితి గూర్చి ఎవరేమి చెప్పగలరని తెలియ చేశారు. స్టాగ్నేషన్‌లు పూర్తి గా పోవు అది వాస్తవము కాని 0% పిట్‌మెంట్‌తో ఒప్పందము జరిగితే కొంత తగ్గుతుందని చెప్పారు. బి.ఎస్.ఎన్.ఎల్. స్కేల్స్‌ను అప్రూవ్ చేసి పంపినా కూడా డి.ఒ.టి.లో అగితే కష్టమని వారే చెప్పుతున్నారు. కావున త్వరలో వేజ్ కమిటీ మీటింగ్ పిలువటానికి ప్రయత్నిస్తామని చెప్పారు.

కావున గుర్తింపు కలిగిన యూనియన్లు పాజిటీవ్‌గా అలోచించిరావాలని కూడా చెప్పారు. ఎన్.ఇ.పి.ఐ.'నెగోషిటెడ్ సెటిల్‌మెంట్" అంటే గుర్తింపు కలిగిన యూనియన్‌తో ఒప్పందముతో వచ్చినది కావున దీనిని మార్చుట ఇబ్బందిగా యుంటుందని చెప్పారు (సి)ఇక పరీక్షల గూర్చి మాట్లాడుతూఇప్పుడు ఇస్తున్న నోటిఫికేషన్ల ప్రకారము పరీక్షలు జరుగనివ్వండి దాని తరువాత ఎన్.ఎఫ్.టి.ఇ. చెప్పినట్టుగా స్పెషల్ ఎక్జాములను పెట్టి జె.ఇ., టి.టి.లకు పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. (డి) కార్పోరేట్ ఆఫీస్‌లో ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ ఇవ్వాల్సినవి 138 కేసులు ఉన్నవని వాటిని తొందరలో సెటిల్ చేస్తామని చెప్పారు. (ఇ) ఎస్సీ/ఎస్టీ బ్యాక్ లాక్ వేకెన్సీలను తేది. 01-02-2020 నుండి లెక్కలోనికి తీసుకొని పరిష్కరిస్తామన్నారు. ఇది వి.ఆర్.ఎస్. తరువాత జరిగిన పరిణామము అని చెప్పారు. (ఎఫ్) డి.ఒ.టి. లో టి.ఎస్.ఎం.గా యుండి బిఎస్.ఎన్.ఎల్.లో తేది. 01-10-2000 నుండి రెగ్యులర్ అయిన వారికి పి.ఒ.లు ఇచ్చే కేసులున్నవి. కాని కోర్టు కేసుల మూలంగా అలస్యము జరుగుతుంది. సాధ్యమైనంత తొందరలో సెటిల్ చేస్తామన్నారు. (జి) యూనియన్‌లకు ఇచ్చే అకామిడేషన్‌పై కమిటీ మీటింగ్ జరిగిందని దాని వివరాలు తొందరలో తెలియచేస్తామన్నారు.

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

ఎఫ్.టి.ఇ. జిందాబాద్ – కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి – లాంగ్ లివ్ బి.ఎస్.ఎన్.ఎల్.